# చైనా కవిత్వం

## ప్రాచీనకాలం నుండి నేటి తరం దాకా

అనువాదం:  దీవి సుబ్బారావు

**China Kavitvam**
*English Versions*
Tony Barnstone
J.P. Seaton

*Telugu*
Deevi Subba Rao

*First Published:*
August 2019

*Cover & Book Design:*
Brahmam Bhavana Grafix,
Hyderabad, 9848254745

*Printed at:*
Karshak Art Printers,
Hyderabad.

*For Copies:*
Bodhi Foundation,
Kothapet, Hyderabad
Ph: 9848254745

&

Navodaya Book House,
Kachiguda, Hyderabad
Ph : 040-24652387

₹ 100/-

## పేర్లు తెలియని కవులు (క్రీ.పూ. 206-క్రీ.శ. 220)

### *1. ప్రయాణించటం, ప్రయాణించటం*

ప్రయాణించటం, ప్రయాణించటం, ఇంకా ప్రయాణించటం,
నీవు నానుండి ఒక జీవికాలం విడిపోయావు,
మనిద్దరి మధ్య వెయ్యి మైళ్ళ దూరం
ఆకాశం ఆ చివరి అంచుకు ప్రయాణం.
నీ దారి సుదీర్ఘం, దుర్ఘటం
మళ్ళీ మనం కలుసుకొంటామో లేదో ఏం తెలుసు?
ఉత్తరం దిక్కు నుండి వచ్చిన గుర్రం దృష్టి ఆవేపే వుంటుంది.
దక్షిణం వేపు పక్షి దక్షిణం కొమ్మమీదే గూడు కడుతుంది.
ఈ ఎడబాటు రోజురోజుకీ పొడుగవుతోంది.
రోజురోజుకీ నా దుస్తులు వదులవుతున్నవి.
తేలుతున్న మబ్బులు తెల్లటి సూర్యుణ్ణి కనపడకుండా చేస్తున్నవి.
ఇంత అయినా, బహుదూరపు బాటసారీ,
నీవు మటుకు తిరిగిరావు.
నీవు లేక, వయసు తొందరగా మీద పడుతోంది.
ఏళ్ళుపూళ్ళు గిరగిరా సుళ్ళు తిరుగుతున్నవి.
నీవు నన్ను విడిచిపెట్టినావని ప్రత్యేకం చెప్పాల్సిన పనిలేదు.
ఆరోగ్యం సరిగా చూసుకో. వేళకు ఇంత తిను.

## *2.* నదిఒడ్డు పచ్చగడ్డి

నదిఒడ్డు పచ్చగడ్డి పచ్చగా ఎంతో పచ్చగా
తోటలో చెట్ల ఆకులు వత్తుగా ఎంతో వత్తుగా.
మేడ పైఅంతస్తులో యువతి అందంగా, ఎంతో అందంగా.
కిటికీ పక్క నిలబడ్డ ఆమె కాంతిమంతంగా, ఎంతో
కాంతిమంతంగా.
అలంకరించుకున్న ఆమె నాజూకుగా, ఎంతో నాజూకుగా
సన్నని తెల్లని చేతులతో ఆమె సుకుమారంగా, ఎంతో
సుకుమారంగా
పూర్వం ఒకప్పుడు ఆమె గైషా.
ఇప్పుడేమో ఓ స్త్రీలోలుడి భార్య
వాడు ఎప్పుడూ దేశదిమ్మరి, ఎప్పుడోగాని ఇంటికిరాడు.
తోడు లేకుండా ఒక్కర్తే మంచం మీద పడుకోవడం ఎంతో కష్టం

## *3.* కొలనులోపూసిన కలువపూలు

కొలనులో పూసిన కలువపూలు కోసుకురావటానికి
నేను నదిదాటి అవతలి ఒడ్డుకు వెళతాను.
కాని, ఎవరున్నారు నాకు, ఈ పూలు పంపించటానికి?
నా ప్రియురాలు బహుదూరంలో వుంది.
నేను తల వెనక్కు తిప్పి ఎక్కడో వున్న నా ఇంటికేసి చూస్తాను.
మా ఇద్దరిదీ ఒకే హృదయం. కాని విడివిడిగా బ్రతుకుతున్నాము,
వయసు మమ్మల్ని కబళించే వరకు,
దిగులు, దుఃఖాన్ని దిగమింగుతో.

## లుజి (261-303)

*రాయటం ఓ ఆనందం*

రాయటం ఓ ఆనందం
అందుకే సాధుసంతులు, పండితులు దీన్ని సాధన చేస్తారు.
రచయిత శూన్యంలో కొత్త జీవితాన్ని సృష్టిస్తాడు.
నిశ్శబ్దాన్ని తట్టి శబ్దాన్ని లేపుతాడు.
దేశకాలాల్ని కాగితం మీద ముడివేసి వుంచుతాడు.
అంగుళం అంత హృదయంలోంచి ఒక నదినే ప్రవహింపజేస్తాడు.
పదాలు పదాల్ని పుట్టిస్తాయి.
ఆలోచనలు లోతైన ఆలోచనల్ని కలుగజేస్తాయి.
అవి అన్నీ సుగంధం వెదజల్లే పువ్వుల్లా వుంటాయి.
వసంతంలో సర్వత్రా వ్యాప్తి చెందే ఆకుల్లా వుంటాయి.
పెద్దగాలి వీస్తుంది, భావాలు తుఫానులా మారుతవి.
రాసే కలం అనే అరణ్యం నుండి మబ్బులు పైకి లేస్తవి.

## జియె (3-4 శతాబ్దాలు)

### మూడు పాటలు

1

సూర్యాస్తమయం వేళ నా ముందుగది తెరుచుకొని
బయటకు అడుగుపెడుతూనే
అటుగా వెళ్తున్న నిన్ను చూస్తాను.
తళతళ మెరిసే నీ ముఖం
మత్తుగొలిపే వత్తైన జుట్టు
వీధి అంతా వ్యాపించిన నీ ఒంటి పరిమళం.

2

క్రితం రాత్రి నేను తల దువ్వుకోలేదు,
పట్టుకుచ్చులా వెంట్రుకలు బుజాల కిందికి వేళ్ళాడుతూ
మోకాళ్ళ దాకా వంకీలు తిరుగుతున్నవి.
అసలు నా శరీరంలో ఏ భాగం అందంగా వుండదు?

3

రాత్రి అంతం లేకుండా సాగుతోంది. నాకేమో నిద్రరాదు.
నిర్మలాకాశంలో చంద్రుడు ఎంత వెలుగో, ఎంత వెలుగో.
ఎవరో నను గొంతెత్తి పిలుస్తున్నట్టు అనిపిస్తుంది.
శూన్యమైన ఆకాశంకేసి చూసి, ఎవరూ? అని మారు పలుకుతాను.

## 11. గాలి తాకిడికి

గాలి తాకిడికి బుసకొట్టే శరదృతు వర్షంలో
లోతులేని నీళ్ళు రాళ్ళమీద తుళ్ళిపడుతున్నవి.
అలలు గెంతుతూ ఒకదాని మీద ఒకటి పడుతున్నవి.
తెల్ల బెగ్గురు పక్షి ఒకటి ఉలిక్కిపడి లేచి, మళ్ళీ ముడుచుకు కూర్చున్నది.

## 12. ఎర్రటి సూర్యుడు

ఎర్రటి సూర్యుడు భూమ్యాకాశాల్ని కాల్చి వేపుడు చేస్తున్నాడు.
మబ్బులు నిప్పు ముద్దల్లా వున్నవి.
పచ్చటి చెట్లు వేడికి కమిలిపోయినవి.
దొరువులు నదులు ఎండిపోయినవి.
నా తేలికపాటి ఒంటి దుస్తులు బరువనిపిస్తున్నవి.
దట్టమైన పత్ర సముదాయం పల్చటి నీడనిస్తున్నది.
పడుకునేందుకు వీల్లేకుండా వెదురుచాప వేడెక్కింది.
చెమటతో నానిన తువాలు పెట్టి ఒళ్ళు తుడుచుకొంటాను.
సన్యాసిగా మారి, ప్రపంచం నుండి తప్పించుకుపోయి
అనంతాకాశం నుండి వచ్చే చల్లటిగాలి వీచే చోటికి,
అల్లకల్లోలమైన నా మనస్సును ప్రశాంతపరచే
నదులు సముద్రాలు వున్న చోటికి వెళ్ళాలని వుంది.
నా దేహం నన్నిక్కడ బంధించి వుంచినంత వరకు
నాలో జ్ఞానోదయం కలుగదని తెలుస్తోంది.
ఇలా ఆలోచిస్తూ, అనుకోకుండా
నేనో మధురమైన హిమద్వారం ప్రవేశిస్తాను.
అక్కడ నన్ను ప్రశాంత పరచే, మహదౌషధం లభ్యమౌతుంది.

## లీపో (701-762)

### *1. అప్పటికింకా నా జుట్టు*

అప్పటికింకా నా జుట్టు నుదుటికడ్డంగా కత్తిరించబడివుండేది.
అప్పుడు నేను ముందు వాకిట్లో పూలు ఏరుకుంటున్నాను.
అప్పుడు నీవు చెక్క గుర్రం ఎక్కివచ్చి
బల్ల చుట్టూ గంతులు వేస్తూ పళ్ళు ఇకిలించి కోతిలా ఆడావు.
కల్లాకపటం తెలియని మనం
చిన్నపిల్లల్లా ఝుంగన్ పల్లెలో కలిసి పెరిగాము.
పద్నాలుగో ఏట నేను నీకు భార్యనయ్యాను.
నాకు ఎంత సిగ్గంటే ఎప్పుడూ నేను పెద్దగా నవ్వలేదు.
తలవంచుకొని నేల చూపులు చూసేదాన్ని.
ఎన్నిమార్లు దగ్గరకు రమ్మని పిలిచినా
నీ వంక సూటిగా చూడలేకపోయేదాన్ని.
పదిహేనేళ్ళకి పెద్దమనిషినయ్యాక
సంకోచం విడిచి నీలో ఒకతెగా వుండాలనుకొన్నాను.
నీవు బైటకు వెళ్తే తిరిగి వచ్చేదాకా
ప్రాణాలు అరచేత పెట్టుకొని ఎంతసేపైనా వేచివుండేదాన్ని.
నా పదహారవ ఏట క్వాంటాంగ్ జార్జ్‌లో పనికోసం
నీవు నన్ను విడిచి వెళ్ళావు.
ఐదు మాసాలు దాటింది నీ స్పర్శ సుఖం అనుభవించి.
ఇప్పుడు కోతులు ఇంటిముందు విచ్చలవిడిగా గంతులేస్తున్నవి.
ఇంటి బయట గడపముందు పచ్చిక మొలిచింది.
ఇప్పుడు వేడి గాలులు వీచే వేసవి వచ్చేసింది.
ఎండుటాకులు రాలిపడుతున్నవి.

## చి ఆవో జాన్ (730-799)

### *1. ఎప్పుడో కట్టిన కట్టడం*

పూర్వం ఎప్పుడో కట్టిన కట్టడం ఇప్పుడు కనిపించటం లేదు.
శతర్కాలంలో మొలిచిన గడ్డిపోచలు ఎండిపోతున్నవి.
ఒకప్పుడు అక్కడ బలవంతుడైన 'వు' రాజు గర్వంగా నిలబడ్డాడు.
అక్కడ గడ్డిమీద వెయ్యేళ్ళ చంద్రకాంతి:
రాజు ఎన్నిసార్లు చూసి వుంటాడు?
ఇప్పుడిక్కడ చంద్రుడు మళ్ళీ పైకి లేస్తాడు.
కాని రాజు లేవలేడు. గుసు పర్వతాన్ని జనం గుడ్లప్పగించి చూశారు.
ఇక ముందూ చూస్తారు. లేళ్ళ గుంపు మనుషుల
అడుగుజాడల్ని తుడిచివేస్తవి.
ప్రతిదీ మారుతుందనేది స్పష్టం.

### *2. నా తావో సిద్ధాంతం*

నా తావో సిద్ధాంతం: అంతిమంగా నేను లేను.
అయినా ప్రాపంచిక మనుషుల్ని ద్వేషించను.
ఇంతకు ముందే నేను పట్నం వెళ్ళి వచ్చాను.
నేనన్నదానికి ఇదే ఋజువు.

## వాంగ్ ఫాన్ చి (8వ శతాబ్దం)

### నేను పుట్టక ముందు

1

చాలా కాలం కిందట, నేను పుట్టక ముందు
అంతా చీకటి. శూన్యం. నాకు తెలుసు.
విధాత నన్నో జీవుడుగా తయారు చేశాడు, కాని
ఎందుకిచ్చాడు ఈ జీవితం నాకు?
బట్టల్లేవు, చలి అనుభవించాను,
తిండిలేదు, ఆకలి అనుభవించాను.
నా తరఫున విధాత వద్దకు వెళ్ళి అడుగు.
దయచేసి నేను పుట్టకముందు వున్న స్థితికి
తిరిగి నన్ను తీసుకు వెళ్తాడా?

2

అతడు మరణిస్తుండగా చూసినపుడు
నా గుండె తరుక్కుపోయింది.
అతడంటే జాలిపడి కాదు,
తరువాతవాణ్ణి నేను అవుతానేమో అని.

3

కొందరు అశ్వారూఢులై పోతుంటారు.
నేను, నా గాడిద మీద.
అప్పుడే కట్టెలమోపు మోస్తూ ఓ బాలుడు.
నన్ను ఇద్దరితో పోల్చుకొంటూ.

## లియా చై చున్
(8వ శతాబ్దం ఉత్తరార్థం-9వశతాబ్దం పూర్వార్ధం)

### ప్రతి ఉదయం

ప్రతి ఉదయం నేను నదీ ముఖద్వారాం కేసి చూస్తాను.
ప్రతిసారీ నాకు అక్కరలేని పడవే కనిపిస్తుంది.

క్విన్, హు అయి నదులంటే నాకు ఇష్టం వుండదు.
నీళ్ళ మీద పరుగులుదీసే పడవలన్నా పరమ అసహ్యం నాకు.
నా భర్తను పట్టుకెళ్ళింది అవే
ఏడాది గడిచింది, ఇంకో ఏడాది గడిచింది.

ఆ ఏడు నువ్వెళ్ళిన రోజు
నువ్వు టొంగ్లు వెళ్ళావనుకొన్నాను.
కాని టొంగ్లులో నిన్నెవరూ కనిపెట్టలేకపోయారు.
ఇవాళ నీ ఉత్తరం వచ్చింది కాంటన్ నుండి.

## మెంగ్ జి ఆవొ (751-814)

### *1. మూగబోయిన శంఖం*

కన్నీళ్ళు సిరా కలిపి రాసిన ఉత్తరం
వేయి మైళ్ళ దూరంలో వున్న మా వాళ్ళకు బట్వాడా చేశాను.
నా హృదయం ఉత్తరంతోపాటు వెళ్ళింది.
ఇక్కడ నా దేహం మూగబోయిన శంఖంలా వుంది.

### *2. చలికి వణుకుతూ*

చలికి వణుకుతూ పడుకొన్న మంచంలో కలలకు చోటుండదు.
శరదృతువులో మన ఎడబాటు మరీ బాధిస్తున్నది.
చెట్టుకొమ్మల్లో గాలి దూరి
ఆకులు రహస్య సంకేతాలతో సడిజేస్తున్నవి.
ఆడుగంటిన బావినీళ్ళు చాలినంతగా దాహం తీర్చవు.
చవిటి నేలలు సాగుకు పనికిరావు.
పూర్వంలా మనుషుల మధ్య సఖ్యత లేదు.
బీదవాడి మాటలు ఎవరూ పట్టించుకోరు.

### *3. అసహనం*

పనికిమాలిన పద్యాలు పొగుడుతూ రాయి.
ప్రభుత్వంలో నీకో పదవి ఖాయం.
నిజమైన కవులు వట్టిగా బ్రతుకు వెళ్ళదీస్తుంటారు.
ఉత్తమమైన నా కవితలంటే అకవులకు అసూయ.

## 3. కట్టెల బొగ్గు అమ్మేవాడు

దక్షిణం కొండకు దిగువన ఓ ముసలి వగ్గు
కంపకొట్టి కట్టెల బొగ్గు తయారుచేసి అమ్ముతుంటాడు.
ముఖం దుమ్ముతో నిండిపోయి
జుట్టు తెల్లబడి చేతివేళ్ళు కారు నలుపుతో వుంటాడు
కట్టె బొగ్గు అమ్మితే అతడి ఆదాయమెంత?
ఒంటిని కప్పటానికి గుడ్డముక్క,
నోట్లోకి పోవటానికి పిడికెడు ముద్ద.
అతడి బట్టలు పల్చగా వున్నవిగాని
బొగ్గు ధర పెరగటానికి చలి ఇంకా పెరగాలనుకొంటాడు.

రాత్రి మంచు అడుగు మందాన కురిసింది.
అయినా అతడు ప్రొద్దున్నే బొగ్గుబండి తోలుకొని
మంచుతో బిగిసిన, అలవాటైన బాటవెంట వెళ్ళాడు.
ఇప్పుడు సూర్యుడు నడినెత్తికొచ్చాడు, ఎద్దు అలసిపోయింది.
మనిషికి ఆకలి వేసింది.
నగరం దక్షిణ ద్వారం బయట బండి ఆపి వాళ్ళు సేదదీరారు.

ఎవరు గుర్రాల మీద దౌడు తీస్తూ వస్తున్న ఆ ఇద్దరు?
భటులు. తెల్ల చొక్కాతో, పసుపురంగు కోటుతో.
చక్రవర్తి పేరుమీద వాళ్ళు ఏదో కాగితం చదివి
బండిని వెనక్కి తిప్పి, ఎద్దుని అదిలించారు.
బండి కట్టెల బొగ్గు టన్ను బరువుంటుంది.
కాని చక్రవర్తి సేవకులు అతడికి నాలుగ్గజాల గుడ్డముక్క ఇచ్చి
ఎద్దుకొమ్ములకు పట్టుదారాలు చుట్టి
అంత బొగ్గును జప్తు చేసుకొన్నారు.

## *4. బద్ధకం*

కార్యాలయాల్లో ఖాళీలు భర్తీ చేస్తారనే ప్రకటన వచ్చినప్పుడు
దరఖాస్తు చెయ్యటానికి నాకు బద్ధకం.
సొంత పొలాలున్నవిగాని సాగుచేసేందుకూ బద్ధకమే.
ఇంటి పైకప్పు కురుస్తోంది గాని బాగు చేయించటానికి బద్ధకం.
చొక్కా చిరుగు పట్టినప్పుడు కుట్టటానికి బద్ధకం.
నా గ్లాసెప్పుడూ ఖాళీయే, ఎందుకంటే అందులో
మద్యం ఒంపుకోవటానికి బద్ధకం.
నా గిటారు తీగెలు లేనట్లు వుంటుంది. ఎందుకంటే
దాన్ని వాయించటానికి నాకెప్పుడూ బద్ధకమే.
బియ్యం నిండుకొన్నవని చెబుతారు ఇంట్లో వాళ్ళు,
కాని నాకు మరపట్టించుకు రావటానికి బద్ధకం.
బంధువుల నుండి స్నేహితుల నుండి ఉత్తరాలు వస్తుంటవి.
విప్పి చదవటం బద్ధకం.
క్సిషుమే అనే ఆయన గురించి విని వున్నాను.
బ్రతుకంతా బద్ధకంతో గడిపినాడట.
కాని ఆయన గిటారు వాయించేవాడు, ఇనుము కరిగించి పోత
పోసేవాడు.
నాతో పోలిస్తే ఆయనమాత్రం బద్ధకస్తుడు కాడు.

## *5. కొండల్లో పిచ్చిగా పాట పాడటం*

ఏదోదాంట్లో బలహీనతలేని మనిషుండడు.
నా బలహీనత కవిత్వం రాయటం.
జీవితంలో వచ్చే వెయ్యి చిక్కుల్ని వదుల్చుకొన్నానుగాని

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/China+Kavitvam](http://kinige.com/book/China+Kavitvam)**

* * *